ఈనాడు
epaper.eenadu.net

# విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం



మాజీ డైరెక్టర్ చక్రపాణిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్ రామారెడ్డి, తదితరులు

డెంకాడ, న్యూస్‌టుడే: ఇంజినీర్లు సమస్య పరిష్కార ప్రతినిధులుగా మారాలని ఏపీ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి, పార్వతీపురం జట్టు ఆశ్రమం సామాజిక కార్యకర్త పద్మజ అన్నారు. మంగళవారం జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస తరగతుల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమన్నారు. అనంతరం చక్రపాణిని శాలువతో సత్కరించారు. ప్రిన్సిపల్ వీవీ.రామారెడ్డి, ఛైర్మన్ పి.మధుసూదనరావు, కరస్పాండెంట్ శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ హరిబాబు పాల్గొన్నారు.

Date : 24/09/2025 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo : 05

సాక్షి



**మాట్లాడుతున్న రాష్ట్ర రిసోర్స్ డవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ జనరల్ చక్రపాణి**

**డెంకాడ:** క్రమశిక్షణ జీవితాన్ని తీరిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని రాష్ట్ర రిసోర్సు డవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి అన్నారు. జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస తరగతులో ఆయన మాట్లాడుతూ..ఇంజినీర్లకు లోకజ్ఞానం తప్పనిసరన్నారు.పార్వతీపురం జట్టు ఆశ్రమానికి చెందిన సామాజిక కార్యకర్త పద్మజ మాట్లాడుతూ.. మొదటి సంవత్సరం విద్యార్థులు ఇంజినీరింగ్ పయనాన్ని గొప్ప కట్టుబాటుతో ప్రారంభించాలన్నారు. సృజనాత్మక, విమర్శనాత్మక జ్ఞానం సంపాదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, చైర్మన్ పి.మధుసూదనరావు, కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ టి.హరిబాబు, డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24/09/2025 | Mana Vizianagaram | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

# ఇంజనీరింగ్ విద్యార్థులు సమస్యలు పరిష్కరించే నైపుణ్యం సంపాదించాలి



- సీనియర్ ఐఏఎస్ అధికారి చక్రపాణి
- లెండిలో సందడిగా వ్యక్తిత్వ వికాస తరగతులు

డెంకాడ,సెప్టెంబర్ 23(ఆంధ్రప్రభ): సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని ఇంజనీరింగ్ విద్యార్థులు సంపాదించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి డి చక్రపాణి అన్నారు. లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిసోర్స్ డెవలప్మెంట్ సంస్థ మాజీ డైరెక్టర్ జనరల్, సీనియర్ ఐఏఎస్ అధికారి డి చక్రపాణి, పార్వతీపురం పట్టణానికి చెందిన జట్టు ఆశ్రమ సామాజిక కార్యకర్త పద్మజ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఫస్ట్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి చక్రపాణి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పయనాన్ని గొప్ప కట్టుబాటుతో ప్రారంభించాలని సూచించారు. ఇంజనీర్లు సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పొందడానికి లోకజ్ఞానం ఎంత ముఖ్యమో వివరించారు. క్రమశిక్షణ వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ఆధునిక సమస్యలపై సృజనాత్మకంగా, విమర్శనాత్మకంగా జ్ఞానం సంపాదించి, అదే విద్యార్థుల్లో పెంచాలని సూచించారు. పద్మజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 'బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్' అనే భావనపై ప్రేరణాత్మక ప్రదర్శన చేశారు. వాడిన ప్లాస్టిక్ బాటిళ్లు, పెన్లు, ఇతర వస్తువులను ఉపయోగించి ఉపయోగకరమైన వస్తువులు ఎలా తయారు చేయవచ్చో చూపించారు. స్థిరమైన భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ పి. మధుసూదనరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె. శివరామ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, అన్ని విభాగాధిపతులు, డీన్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని శాస్త్ర మానవీయ విభాగాధిపతి డాక్టర్ పి. దుర్గా శైలజ పర్యవేక్షణలో, భాషా అధ్యాపకులు కావ్య, రాణి, రాజా, శీబా, జ్యోత్స్న సహకారంతో నిర్వహించారు.



విశాలాంధ్ర

# ఇంజనీర్లు సమస్య పరిష్కార ప్రతినిధులుగా మారాలి : మాజీ డైరెక్టర్ జనరల్ చక్రపాణి



విశాలాంధ్ర - దెంకాడ : మండల కేంద్రంలోని జొన్నాడ వద్దనున్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రతి ఏడాది వ్యక్తిత్వ వికాస తరగతులలో భాగంగా లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు నిర్వ హించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిసోర్స్ డెవలప్మెంట్ యొక్క మాజీ డైరెక్టర్ జనరల్ డి. చక్రపాణి ఐఏఎస్ మరియు పార్వతీ పురంకు చెందిన జట్టు ఆశ్రమానికి చెందిన ప్రఖ్యాత సామాజిక కార్యకర్త పద్మజ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఫస్ట్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడిన చక్రపాణి, ఇంజనీరింగ్ పయనాన్ని గొప్ప కట్టుబాటుతో ప్రారం భించమని సూచించారు. ఇంజనీర్లు సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పొందడానికి లోకజ్ఞానం ఎంత ముఖ్యమో ఆయన నొక్కి చెప్పారు. క్రమశిక్షణ వ్యక్తి జీవితాన్ని తీర్చి దిద్దడంలో ఎంత ప్రధాన పాత్ర పోషిస్తుందో వివరించారు. అధ్యాపకులను ఉద్దేశించి, ప్రపంచం ఎదు ర్కొంటున్న ఆధునిక సమస్యలపై సృజనాత్మకంగా, విమర్శనాత్మకంగా జ్ఞానం సంపాదించి, అదే విద్యార్థుల్లో పెంచాలని ఆయన ఆహ్వానించారు. శ్రీమతి పద్మజ గారు విద్యార్థులను ఉద్దేశించి బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్' అనే భావనపై ప్రేరణాత్మక ప్రదర్శన చేశారు. వాడిన ప్లాస్టిక్ బాటిళ్లు, పెన్లు, ఇతర వస్తువులను ఉపయోగించి ఉపయోగకరమైన వస్తువులు ఎలా తయారు చేయవచ్చో చూపించారు. స్థిరమైన భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామా రెడ్డి, చైర్మన్ పి.మధుసూదనరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.శివరామ కృష్ణ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, అన్ని విభాగాధిపతులు అతి థులను సన్మానించారు. ఈ కార్య క్రమాన్ని శాస్త్ర మానవీయ విభాగాధిపతి డాక్టర్ పి.దుర్గా సైలజ పర్యవేక్షణలో, భాషా అధ్యాపకులు కావ్య, రాణి, రాజా, శీబా, జ్యోత్స్న సహకారంతో సమన్వయం చేశారు. ఈ కార్య క్రమం విద్యార్థులు, అధ్యాపకుల్లో అకాడమిక్ సామాజిక బాధ్యతలపై కొత్త ఉత్సాహం కలిగించింది.

Date: 24/09/2025, Edition: 100(Vizianagaram), Page: 3
Source : https://epaper.visalaandhra.com/